నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం 14, మే 2024




## ఓట్లను బహిష్కరించిన రేగళ్ళ గ్రామస్థులు

- సమస్యను పరిష్కరిస్తేనే... ఓట్లు వేస్తామంటూ భీష్మించిన వైనం
- రంగంలో దిగిన పోలీసు అధికారులు, ఆర్డిఓ
- అధికారులు సద్దిచెప్పడంతో ఓటు హక్కు వినియోగించుకున్న గ్రామస్థులు




2 లో..

# అంతా ప్రశాంతం...



- ముగిసిన పోలింగ్ ప్రక్రియ
- భద్రాద్రి జిల్లాలో 67.93 శాతం ఓటింగ్
- కొత్తగూడెం లో 62.31 శాతం గా నమోదు
- ఓటుహక్కును వినియోగించుకున్న తాజా, మాజీ రాజకీయ ప్రముఖులు
- పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా ఎస్పీ

2 లో..



పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్



పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలు-2024లో భాగంగా తెలంగాణ లోని 17 పార్లమెంట్ స్థానాలకు జరిగిన ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. నిర్ణీత సమయానికి క్యూలైన్లలో ఉన్నవారందరికీ అధికారులు ఓటింగ్‌కు అవకాశం కల్పించారు. కాగా సాయంత్రం 5 గంటల సమయానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 67.93 శాతం పోలింగ్ నమోదుకాగా మెహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో పినపాక 65.91 శాతం, భద్రాచలం 64.72 శాతం, ఇల్లందు 69.11 శాతం, ఖమ్మం పార్లమెంటు పరిధిలో కొత్తగూడెం 62.31 శాతం, అశ్వరావుపేట 76.67 శాతం నమోదు అయినట్లు, పోలింగ్ ప్రక్రియ ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు.



లోక్ సభ ఎన్నికల లో ఓటుహక్కు కుటుంబ సభ్యుల తో వినియోగించుకున్న డిప్యూటీ సీఎం మల్లు బట్టి ,నందిని దంపతులు




కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న రాష్ట్ర రెవెన్యూశాఖ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రసాద్ రెడ్డి



లోక్ సభ ఎన్నికల లో ఓటుహక్కు వినియోగించుకున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



లోక్ సభ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ దంపతులు.

## మావోయిస్టుల ఇలాకాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- సత్ఫలితాలిచ్చిన పోలీస్ ఫ్లాగ్ మార్చ్
- భారీ భద్రత నడుమ జరిగిన పోలింగ్
- నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు
- సమస్యాత్మక కేంద్రాల్లోనే ఎక్కువ నమోదైన పోలింగ్ శాతం
- సమస్యాత్మక కేంద్రాలపై స్పెషల్ ఫోకస్ పెట్టిన పోలీసులు
- సమస్యాత్మక కేంద్రాల్లో 75% పైగా పోలింగ్
- లింగాపురంలో అరగంట పాటు మొరాయించిన ఈవీఎం



2 లో..

# అంతా ప్రశాంతం...

ఉదయం నుండే పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. తొలిసారి ఓటు హక్కు వచ్చిన యువతీయువకులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపించారు. ఫలితంగా సాయంత్రం 5 గంటలకు ఓటింగ్ ముగిసేసరికి కొత్తగూడెం నియోజకవర్గంలో 62.31 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఉదయం మందకొడిగా మొదలైన పోలింగ్ 9 గంటలకు ఊపందుకుంది. వృద్ధులు, వికలాంగులు కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో మొత్తం 253 పోలింగ్ కేంద్రాలలో బారులు తీరి ఎండ తీవ్రతను లెక్కచేయకుండా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**–ఓటు హక్కును వినియోగించుకున్న పలువురు ప్రముఖులు...**

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఓటు హక్కును కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ మండలంలో ఇందిరా ప్రియదర్శిని పాఠశాల, సిల్ క్యాంపస్, నవభారత్ ఎదురుగా 72 పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**–పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్**

కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని ఇందిరా ప్రియదర్శిని పాఠశాల, పాల్వంచ మండలంలోని 72 పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలింగ్ ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించారు.

**–ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా ఎస్పీ**

కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని త్రీ ఇంక్లైన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**–పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

ఉదయం ఏడు గంటల నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన పోలింగ్ నకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను తెలుసుకుంటూ ఆయా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. కొత్తగూడెం సెయింట్ మేరీస్ స్కూల్, సింగరేణి హై స్కూల్, లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్, రామచంద్ర డిగ్రీ కళాశాల ఇతర పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సిబ్బందిని అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని త్రీ ఇంక్లైన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా ఎస్పీ



కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



ఓటు హక్కును వినియోగించుకున్న జలగం



మాజీ మంత్రివర్యులు వనమా



కాపు కృష్ణ దంపతులు.

జిల్లాపరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు.







కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు సత్యనారాయణ



–వృద్ధులకు, వికలాంగులకు ఓటు వేసేందుకు ఏర్పాటు చేసిన ఆటో

–ఓటు హక్కును వినియోగించుకున్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ ఈకే విద్యాలయంలో ఏర్పాటుచేసి పోలింగ్ బూత్‌లో కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**–కొత్తగూడెం నియోజకవర్గం లో రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ... కూనంనేని**

ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో తాజా మాజీ ప్రభుత్వాలైన బిఆర్ఎస్, బిజెపి తరుపుల పోటీ చేసిన అభ్యర్థులకు డిపాజిట్ రావడం కూడా అనుమానమేనన్నారు. చివరిక్షణాల్లో ఈ అభ్యర్థులు పోటీనుంచి తప్పుకున్న వాతావరణం కనిపించిందని అన్నారు. సిపిఐ, సిపిఎం, టిజెఎస్ మద్దతుతో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డికి కొత్తగూడెం నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ రావడం ఖాయమని పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని పలు బూతులు సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. కమ్యూనిస్టు, కాంగ్రెస్ కలయికను ఆదరించి ఓట్లు వేసిన ప్రజలకు, ప్రచారంరంలో పాల్గొన్న మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.

**–ఓటు హక్కును వినియోగించుకున్న సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో ఓటు వేశారు.

**–ప్రతి ఒక్కరం కచ్చితంగా ఓటు వేద్దాం... జలగం**

కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు జలగం వెంకటరావు లక్ష్మీదేవిపల్లి మండలంలోని రామచంద్ర కాలేజీలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**–ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రివర్యులు వనమా**

ఫోటో రైటప్... 8 పాత పాల్వంచ 80 వ బూత్ లో మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు సతీసమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**–ఓటు హక్కును వినియోగించుకున్న మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతా లక్ష్మీ దంపతులు**

రామవరం పోలింగ్ బూత్‌లో కుటుంసభ్యులతో కలిసి కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతా లక్ష్మీ, సింగరేణి యూనియన్ నాయకులు కాపు కృష్ణ దంపతులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**– ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లాపరిషత్ చైర్మన్ కంచర్ల**

జిల్లాపరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**–ఓటు హక్కును వినియోగించుకున్న కోనేరు సత్యనారాయణ**

కొత్తగూడెం నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల వద్ద కాంగ్రెస్ నాయకుల తో కలిసి పోలింగ్ సరళని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు సత్యనారాయణ, డాక్టర్ శంకర్ నాయక్, జేవీఎస్ చౌదరి తదితరులు.

**–వృద్ధులకు, వికలాంగులకు ఓటు వేసేందుకు ఏర్పాటు చేసిన ఆటో..**

దివ్యాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి ఏర్పాటు చేసిన వాహనాలను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక పరిశీలించారు.

## మావోయిస్టుల ఇలాకాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

చర్ల, సూర్య (మేజర్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే అత్యంత మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా పేరొందిన చర్ల మండలంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం నాలుగు గంటలకు ముగిసింది. మండలంలో మొత్తం 32079 ఓట్లు ఉండగా 23798 ఓట్లు పోలయ్యాయి. కాగా మండల కేంద్రంలోని పోలింగ్ బూతుల కంటే సమస్యాత్మక కేంద్రాలలోనే అత్యధిక ఓట్లు పోలయ్యాయి. మండలంలో సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించిన తిప్పాపురం, పెద్దమాడిసిలేరు, ఉంజుపల్లి, దానవాయిపేట గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతులలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టడం వల్ల ఆ కేంద్రాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అటవీ గ్రామాలలోని ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించడంలో సహకరించారు.

**– సత్ఫలితాలనిచ్చిన పోలీసుల ఫ్లాగ్ మార్చ్‌లు**

మీ భద్రత మా బాధ్యత అనే నినాదంతో భద్రాద్రి జిల్లా ఎస్పీ ఆదేశాలతో చర్ల పోలీసులు గతవారం మండల కేంద్రంలో రెండుసార్లు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలు సత్ఫలితాలనే సాధించాయని చెప్పవచ్చు. ర్యాలీలతో పాటుగా చర్ల సిఐ రాజువర్మ, ఎస్ఐలు పివిఆర్ సూరి, నర్సిరెడ్డి, సిబ్బందితో కలిసి అటవీ గ్రామాలలో నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోండి అని విస్తృతంగా ప్రచారం నిర్వహించడంతో ఆయా గ్రామాల ఆదివాసీ ఓటర్లు ఉదయం నుండే పోలింగ్ కేంద్రాలలో బారులు తీరారు. సమస్యాత్మక కేంద్రాలలో కూడా 75% పోలింగ్ జరగడం విశేషం. ఎన్నికలకు మూడు రోజుల ముందే సమస్యాత్మక కేంద్రాలలో భద్రతా చర్యలు చేపట్టడం వల్ల పోలింగ్ ఎటువంటి ఆటంకం లేకుండా ప్రశాంతంగా జరిగింది. అడవి గ్రామాలకు వెళ్లే రహదారులను, కల్వర్టులను బాంబు స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. భద్రాచలం ఏ ఎస్ పి పరితోష్ పంకజ్ చర్ల మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తూ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. మొత్తానికి పోలీసులు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు.

**– లింగాపురంలో అరగంట పాటు మొరాయించిన ఈవీఎం**

లింగాపురం గ్రామంలో 77వ నెంబరు పోలింగ్‌బూత్‌లో సోమవారం మధ్యాహ్నం ఈవీఎం అరగంటసేపు మొరాయించింది. అప్రమత్తమైన ఎన్నికల సిబ్బంది తమపై అధికారులకు సమాచారం అందించడంతో అక్కడికి వచ్చిన అధికారులు సరి చేయడంతో మళ్లీ పోలింగ్ కొనసాగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా నాలుగు గంటలకు పోలింగ్ నిలిపివేయాలని ఆదేశాలు ఉండడంతో ఈవీఎం మొరాయించినప్పుడు ఓటర్లు ఒకింత కంగారుపడ్డారు. ముందస్తు ప్రణాళికతో అధికారులు సిబ్బంది సమన్వయంతో పోలింగ్‌ను విజయవంతం చేశారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద నుండి ఈవీఎంలను భారీ భద్రత నడుమ మండల కేంద్రానికి తరలించారు.

## ఓట్లను బహిష్కరించిన రేగళ్ళ గ్రామస్థులు

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని రేగళ్ళ గ్రామపంచాయితీ శివారు గొల్లగూడెం గ్రామంలో సమస్యలను పరిష్కరించేంతవరకు ఓట్లు వేసేది లేదని ఆ గ్రామస్థులు సోమవారం భీష్మించుకొని కూర్చున్నారు. తమ గ్రామంలో డ్రైనేజీల మరమత్తులు చేపట్టాలని, రోడ్డు వేయాలని, పోడు భూములకు పట్టాలివ్వాలని, పాడైన బోరుకు మరమత్తులు చేయించడంలేదని అందుకోసమే తాము ఓట్లు వేసేందుకు ముందుకు రాలేదు. దీనిని గమనించిన ట్రైనీ ఐపిఎస్ అధికారి విక్రాంత్‌సింగ్ పాటిల్, డిఎస్పి అబ్దుల్ రెహమాన్ నేతృత్వంలో లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి హుటాహుటిన ఆ గ్రామానికి చేరుకున్నారు. ఆర్డిఓ మధు గ్రామానికి రావడంతో గొల్లగూడెం గ్రామస్థులు అధికారుల వద్దకు వెళ్లి తమ సమస్యలను పరిష్కరించేంతవరకు తాము ఓట్లు వేసేది లేదని తేల్చి చెప్పడంతో అధికారులు హవక్కాయ్యారు. పరిస్థితిని గమనించిన ఆర్డిఓ, పోలీసు అధికారులు గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలాకు వివరించారు. దీంతో స్పందించిన కలెక్టర్ గొల్లగూడెం గ్రామస్థుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీనివ్వడంతో ఆ గ్రామంలోని రెండు పోలింగ్ బూత్‌ల పరిధిలోని 280 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ప్రధానంగా గత కొన్నేళ్ళుగా తమ పోడు భూములకు పట్టాలు లేకపోవడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఇంకా అనేక సమస్యలతో గ్రామస్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వాటిని పరిష్కరించేందుకు అధికారులు ఇచ్చిన హామిని తక్షణమే నెరవేర్చాలని కోరారు. దీంతో అధికారులు సైతం ఊపిరి పీల్చుకున్నట్లయింది.





# ఇల్లందు నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతం

**-ఓట్లను బహిష్కరించిన కొమ్ముగూడెం, లచ్చగూడెం గ్రామస్తులు**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికలు నియోజకవర్గంలో ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7 గంటల నుండి ఓటర్లు తమ సమీప పోలింగ్ స్టేషన్ కు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు. 9 గంటల వరకు వాతావరణం చల్లగా ఉండటంతో ఓటర్లు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఓటింగ్ సరళి మంద కోటిగా జరిగింది. సాయంత్రం నాలుగు గంటల వరకే పో లింగ్ సమయం ఉండడంతో మధ్యాహ్నం రెండు గంటల నుండి అధిక సంఖ్యలో ఓటర్లు బారులు తీరి ఉన్నారు. అనంతరం



అధికారులు గేట్లు మూసివేయడంతో ఆలస్యంగా వచ్చిన ఓటర్లు అధికారులను ఎంత బతిమాలాడినా ఒప్పుకోకపోవడంతో తిరిగి వెళ్ళారు. నియోజకవర్గంలోని గార్ల, బయ్యారం, టేకులపల్లి, కామేపల్లి, ఇల్లందు మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. పట్టణంలోని జేబీఎస్ పాఠశాలలో ఓటర్లపై తేనెటీగలు దాడి చేయడంతో ఒకరిద్దరు అస్వస్థకు గురి అయ్యారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేయడంతో ఏ





లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. డిఎస్పి ఆధ్వర్యంలో మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎన్నికల అధికారులు నిర్భయంగా తమ విధులను నిర్వహించారు. గ్రామపంచాయతీలో సైతం అధికారులు ఓటర్లకు తాగడానికి మంచినీళ్లు, ముందు జాగ్రత్తగా ఎవరైనా అస్వస్థకు గురైనచో ప్రాథమిక చికిత్స, వారికి కావలసిన మందులను ఏర్పాటు చేశారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ పార్టీకి ఓటు వేయాలని ప్రచారం చేస్తుండడంతో పోలీసులు వారిని చదరగొట్టారు. పోలింగ్ స్టేషన్ కు వంద మీటర్ల దూరం నుండి తమ గుర్తులు మాత్రమే ప్రచారం చేసుకోవాలన్న నిబంధన ఉండగా కొందరు ఉల్లంఘించి ప్రచారం చేశారు. వికలాంగులు, వృద్ధులు, చంటిపిల్ల ల తల్లులు సైతం ఎండను లెక్కచేయకుండా పోలింగ్ స్టేషన్కు వచ్చి ఓట్లు వేసి వెళ్లారు.





**- కొమ్ముగూడెం,లచ్చగూడెం గ్రామాల్లో ఓట్లను బహిష్కరించిన ప్రజలు**

**- తిరిగి అధికారుల ప్రమేయంతో ఓట్లు వేసిన ప్రజలు**

ఇల్లందు మండల పరిధిలోని కొమ్ముగూడెం, లచ్చగూడెం గ్రామ ప్రజలు సుమారు రెండు గంటల పాటు ఓట్లను బహిష్కరించారు. ఈ విషయం ఇల్లందు తాసిల్దార్ రవికుమార్ కు తెలియడంతో హుటాహుటిన ఆయా గ్రామాలకు వెళ్లి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అయితే తమ గ్రామాలకు సరైన సౌకర్యాలు లేవని, నీటి వనరులు లేక వ్యవసాయం చేసుకోలేకపోతున్నామని, కనీసం ఒక పంట పండించుకోవడానికి కూడా నీటి సౌకర్యం లేదని వారు అధికారుల ఎదుట వాపోయారు. సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని ఓటర్లకు నచ్చజెప్పి యధావిధిగా వారిచే ఓట్లు వేయించారు. అనంతరం పోలింగ్ అధికారులు ఏవీఎంలను మూడంచెల భద్రతతో స్ట్రాంగ్ రూములకు తరలించారు.

## బలరాం గెలుపు ఖాయం అంటున్న ఓటర్లు

-వార్డు మెంబర్ వల్లాల రంజిత్ కుమార్.



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్న్యూస్)- ఎవరు ఊహించలేని మంచి మెజార్టీతో బలరాం నాయక్ గెలవబోతున్నాడని ఇల్లందు మండలంలోని బాలాజీ నగర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ వల్లాల రంజిత్ కుమార్ అన్నారు. గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన బలరాం నాయక్ బాలాజీ నగర్ గ్రామపంచాయతీలో పలుమార్లు వచ్చాడని రహదారులు నిర్మించాడని ఆయన తెలిపారు.బాలాజీ నగర్ గ్రామ ప్రజలకు చిరపరిచితుడైన బలరాం నాయక్ పార్లమెంటు సభ్యుడిగా నిలబడటంతో బాలాజీ నగర్ గ్రామ మరింత అభివృద్ధి పట్ల కృషి చేస్తాడని నమ్మిన ప్రజలు వార్ వన్ సైడ్ మాదిరిగా ప్రజలు ఓట్లు వేశారని వల్లాల పేర్కొన్నారు.ఓట్లేసిన ఆ గ్రామ నాయకులు విజయం గుర్తును చూపించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సంపత్, రవి, గన్షామ్, భాగ్య, బిపాశ, మీనా, సామ్రాజ్యం, నగేష్, రమేష్, దిలీప్, చిట్టిబాబు, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంటు ఎన్నికలు

**- ఉదయం పూటే పోలింగ్ కేంద్రానికి బారులు తీరిన ఓటర్లు**

**- ఒంటి గంటకే 50 శాతం దాటిన పోలింగ్**

**- అవాంఛనీ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ చంద్రుగొండ మండల వ్యాప్తంగా ప్రశాంతంగా వాతావరణంలో ముగిశాయి. మండల వ్యాప్తంగా 20 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఓటర్లు ఉదయమే భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిట్ట మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఓటర్లు లేక పోలింగ్ కేంద్రాలు వెలవెల బోయాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో, సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే ఉండటంతో ఓటర్లు ఉదయం పూటే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకొని సంబరం వ్యక్తం చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టెంట్లు, చల్లటి మంచినీరు, పోలింగ్ కేంద్రాల్లో ఫ్యాన్లు, ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద మండల వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, తన్మై ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులను అందుబాటులో ఉంచారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల్లో, గ్రామాల్లో, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. గ్రామాల్లో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించారు. పోలింగ్ సరళిని తహశీల్దార్ దోమల జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, సబ్ ఇన్స్ స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్ , ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించారు.





# ఇల్లందు నియోజకవర్గంలో ఓటేసిన ప్రముఖులు





















ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు నియోజకవర్గంలో సోమవారం లోకసభ ఎన్నికలలో సుమారు రెండు లక్షల ఇరవై వేల పైచిలుక ఉన్న ఓటర్లలో నియోజకవర్గ ప్రముఖులు గా వున్న ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య,మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు , మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ , మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హర్సింగ్ నాయక్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి,సిపిఐ పార్టీ ఇల్లందు నియోజకవర్గ బాధ్యులు కే సారన్న, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి నజీర్, సిపిఎం పార్టీ ఇల్లందు మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు ఎస్. ఏ.నబి వారి సతీమణి, సిపిఐ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు ఆవునూరు మధు, జాతీయ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు సాదినేని వెంకటేశ్వర్లు, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూయ,ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమవెంకట్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్,ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవరావు,తదితరులు ఓట్లు వేసిన వారిలో ఉన్నారు.

# పోలింగ్‌స్టేషన్ల వద్ద కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీల ప్రచారం



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) - సోమవారం జరిగిన మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ స్టేషన్ల దగ్గర కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి అభ్యర్థుల తరఫున ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ప్రచారాలు నిర్వహించారు. ఓటు వేయడానికి వెళ్తున్న ఓటర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ పార్టీ అభ్యర్థికే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు పోలింగ్ స్టేషన్కు వంద మీటర్ల దూరంలో ఏర్పాటు చేసుకున్న షామియానాలలో కూర్చుని ఓటర్లకు కావలసిన



సమాచారాన్ని అందించారు. ప్రచారం చేసిన వారిలో



కాంగ్రెస్ పార్టీ నాయకులు డానియల్, పులి సైదులు, మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాస్, ఐఎన్టియుసి నాయకులు జె.వెంకటేశ్వర్లు, గోచికొండ సత్యనారాయణ, భోగ నందకిషోర్, ఎస్‌కే.జానీ, మహిళ కాంగ్రెస్ నాయకులు గోచికొండ శ్రీదేవి, గాలిపెల్లి స్వరూప, మేదరి నిర్మల, టిఆర్ఎస్ పార్టీ నాయకులు శిలివేరి అనిత సత్యనారాయణ, జెకె.శ్రీను, అబ్దుల్‌నబీ, పరుచూరి వెంకటేశ్వరరావు, పాబోలు స్వాతి, కడకంచి పద్మ, కటకం పద్మావతి, బిజెపి నాయకులు మిర్యాల వెంకటేశ్వర్లు,గోపికృష్ణ, సంజీవరెడ్డి, మావునూరు మాధవ్, శాసనాల రామయ్య, దోమల మహేష్, ఆర్.నాగరాజు తదితరులున్నారు. అదేవిధంగా ఆయా పోలింగ్ స్టేషన్లో నియమించిన పోలింగ్ ఏజెంట్లకు ఆహార పొట్లాలను సరఫరా చేశారు.

## కోయగూడెంలో ఓటు వేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తన స్వగ్రామమైన టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా ఆయనతోపాటు భార్య లక్ష్మి, తమ్ముడు సురేందర్ ఇతర కుటుంబ సభ్యులు కోయగూడెంలో ఓట్లు వేశారు.

## కుటుంబ సభ్యులతో ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు భానోత్ హరిప్రియ హర్సింగ్ నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి టేకులపల్లి మండలంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత ప్రాముఖ్యత కలిగినదని, ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట భర్త హర్సింగ్ నాయక్ ఉన్నారు.

## తొలిసారి ఓటు హక్కు వినియోగం...

**- యువతకు ఒక బాధ్యత, ఒక అవకాశం**



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) - ఈసారి ఎన్నికలకు యువత ఎక్కువగా సంఖ్య పెరిగింది. గత అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే ఓటు హక్కుతో ఉన్నవారు ఇప్పుడు చాలామంది ఉన్నారు.నేటి యువత ఈ ఓటు హక్కు వినియోగంపై అందరికీ అవగాహన కల్పిస్తున్నారు.. నేతల తల రాతలను మార్చడమే కాదు.. తమ బంగారు భవితను మార్చుకునేందుకు యువ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు తొలిసారిగా ఓటు వేసేందుకు సిద్ధమవుతున్నారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు లేని వారు నూతన ఓటర్ల నమోదు తో ఈ పార్లమెంటు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించినందుకు అవకాశం కలిగింది. పినపాక మండల వ్యాప్తంగా 18 ఏళ్ల నిండిన యువతీ యువకులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. గతంతో పోల్చితే వీరి సంఖ్య గణనీయంగా పెరిగిందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఓటు హక్కు నమోదుపై కళాశాలలు, గ్రామాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలు ఇచ్చాయి. అర్హత కల్గిన యువతీ, యువకులు ఓటుహక్కును వినియోగించుకుని దేశ రాజకీయాలలో భాగస్వాములు కావాలని విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో సంఖ్య పెరిగిందని అధికారులు, రాజకీయ మేధావులు చెబుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి సంక్షేమంలో భాగస్వాములు అయ్యే నాయకులను ఎన్నుకోవడానికి ఓటు హక్కును వినియోగించుకున్నామని యువత స్పష్టం చేస్తున్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలతో పాటు, రైతాంగానికి తాగునీటి వనరులను కల్పించడంతోపాటు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే మంచి నాయకుడిని గెలిపించుకుంటామంటున్నారు. తొలిసారిగా ఓటుహక్కును వినియోగించుకుంటున్న మేము ఓటు విలువను అభివృద్ధి కోసం వినియోగిస్తాం. మాతో పాటు మా పరిసర ప్రాంతాల్లో ఉన్న మరో పదిమందికి ఓటు విలువను తెలియజేసి ఓటు వేసే విధంగా కృషి చేశామని తెలియజేశారు.

## ఓట్లను బహిష్కరించిన పెద్దతోగు గ్రామస్తులు అధికారులు



**సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమణ**

గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) - గుండాల మండలం ముత్తాపురం గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దతోగు గ్రామస్తులు సోమవారం ఆ గ్రామానికి రహదారి కావాలంటూ ఓట్లను బహిష్కరించారు. రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ కేవలం 21 ఓట్లు మాత్రమే ఉన్నాయని మిగిలిన 68 ఓట్లు 16 కిలోమీటర్ల ప్రయాణం చేసి గుండాల మండల కేంద్రంలో వేయాల్సి వస్తుందని మా గ్రామంలోని పోలింగ్ కేంద్రానికి ఓట్లను మార్పించాలని ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో సత్యనారాయణ, సిఐ రవీందర్ ఆ గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మాట్లాడారు. తక్షణమే మీ గ్రామానికి రహదారి సౌకర్యం పై సంబంధిత జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆ గ్రామస్తులు ఆందోళన విరమించి తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు బయలుదేరారు.

## మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతం

గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) - గుండాల మండలంలో సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 15 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరిగింది. మొత్తం 13172 మందికి 10205 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 77.5 శాతం పోలింగ్ నమోదయింది. ఈ ఎన్నికల్లో సోమవారం ఎండ తీవ్రత ఎక్కువగా లేకపోవడంతో ఓటింగ్ వేగవంతంగా సాగింది. మధ్యాహ్నం సమయానికే సుమారు 60 శాతం పోలింగ్ జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రవీందర్, ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. తాసిల్దార్ ఇమ్మానుయేల్, ఎంపీడీవో సత్యనారాయణ పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు పరిశీలించారు.





## ఓటర్లకు పాదాభివందనం చేసిన బిజెపి నేతలు



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) - సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన అజ్మీర సీతారాంనాయక్‌కు ఓటువేసిన పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఇల్లందు బీజేపీ పట్టణ అధ్యక్షులు సంజీవరెడ్డి, నాయకులు సురేందర్ నాయక్‌లు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా దేశ భవిష్యత్తు కోసం పార్లమెంటు సార్వత్రిక ఎన్నికల్లో దేశం కోసం ధర్మం కోసం భారతీయ జనతా పార్టీకి ఓటు వేసిన ప్రతి భారతీయునికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న యంఎల్ఏ జారే



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) - సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఓట్ల సంగ్రామంలో స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆయన స్వగ్రామం అయిన గండుగులపల్లిలోని ఓటింగ్ కేంద్రంలో ఆయన ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు ఓటు వేయడం అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఈ దిశలోనే ఓటు హక్కును కాపాడుకోవాలన్నారు.

## ఓటు హక్కు వినియోగించికున్న కల్లూరు ఏ.సి.పి దంపతులు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

కల్లూరు ఏ.సి.పి అనిశెట్టి రఘు, ఉష దంపతులు సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని జలగం వెంగళరావు డిగ్రీ కళాశాలలో ఉదయం సతీసమేతంగా తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఏ.సి.పి మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటుహక్కు వజ్రాయుధమని , ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ తప్పకుండా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రానికి వచ్చే వారు నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలోఎన్నికల నిర్వహణకు సహకారించాలని కోరారు.

## వైరాలో ఓటుహక్కునువినియోగించుకున్న వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్



## ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు" "పాసంగులపాటి లక్ష్మీనారాయణ దంపతులు"



## ఓటు హక్కు వినిగించుకోవటానికి వెళుతున్న కాంగ్రెస్ నాయకుడు జక్కంపూడి కృష్ణమూర్తి



## సత్తుపల్లి నారాయణపురంలో ఓటు హక్కును కుటుంబ సమేతంగా వినియోగించుకున్న తుంబూరు దయాకర్ రెడ్డి



# మధిర లో పోలింగ్ ప్రశాంతం

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

పటిష్ఠ భద్రతా ఏర్పాట్ల మధ్య మధిర నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల నాలుగో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలో పలుచోట్ల ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. మహిళలు, వృద్ధులు, రాజకీయ ప్రముఖులు ఓటుహక్కు వినియోగించుకున్నారు. మధిర పట్టణం 178వ పోలింగ్ బూత్లో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క, సతీమణి నందిని విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్రాజు తన సొంత గ్రామమైన కొస్టాల లో ఓటుహక్కుని వినియోగించుకున్నారు. మాజీ సర్పంచ్ తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు డా. వాసిరెడ్డి రామనాథం దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు ఎర్రుపాలెం మండలం మీనవోలుగ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట



రాంబాబు ఓటు హక్కు వినియోగించుకున్నారు మధిర మునిసిపల్ ఛైర్ పర్సన్ మొండితోక లత జయాకర్ 183 వ పోలిగ్ కేంద్రం జడ్పీ హై స్కూల్ నందు కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయంత్రం ఐదు గంటల సమయానికి మధిర నియోజకవర్గంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో కలిపి 78.58% పోలింగ్ నమోదైందని ఎన్నికల అధికారులు తెలిపారు.







## ఓటు హక్కును వినియోగించుకున్న ఎం.ఎల్.ఏ,మాజీ ఎం.ఎల్.ఏ దంపతులు







**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ దంపతులు,మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య సతీ సమేతంగా సోమవారం ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటలకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలకు చేరుకున్న ఎం.ఎల్.ఏ రాగమయి దయానంద్ కుమార్తె గౌరితో కలిసి ఓటు హక్కు వినియోగించుకోగా,రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ ఉదయం 9 గంటలకు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

అదేవిధంగా మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య కుటుంబ సమేతంగా పోలింగ్ కేంద్రానికి చేరుకుని తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు వేసి మంచి నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. సాయంత్రం 6 గంటల వరకూ ఓటింగ్ జరుగుతుంది. క్యూలైన్ లో ఉన్న వాళ్లందరికీ ఓటు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బోనకల్ మండలంలో పటిష్ట భద్రత మధ్య ప్రశాంతంగా పోలింగ్





**మండల వ్యాప్తంగా సుమారు 84 శాతం నమోదు**

**బోనకల్ , సూర్య (మేజర్ న్యూస్):**

మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు నడుమ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. 22 గ్రామ పంచాయతీలలో మొత్తం 40 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 6 గంటల నుండే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలలో బారులు తీరారు. ఉదయం 11 గంటల వరకు పోలింగ్ కేంద్రాలలో రద్దీ ఎక్కువ కనిపించింది. అన్ని గ్రామాల్లో ఉన్న పోలింగ్ బూతులలో వృద్ధులు గృహిణులు కార్మికులు చిరు వ్యాపారులు వినియోగించుకునేందుకు ఆసక్తి చూపారు. పోలింగ్ ముగిసే సమయానికి మండల వ్యాప్తంగా సుమారు 84 శాతం పోలింగ్ నమోదయింది. ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ముష్టికుంట్ల, రావినూతల, బోనకల్, మోటమర్రి పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌళిక సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ముష్టికుంట్ల గ్రామంలో ఆ పార్టీ కార్యకర్తలను కలిసి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం పట్ల ఓటర్లు సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని ఆళ్లపాడు కొంత ఉద్రిక్తత చోటుచేసుకోగా పోలీసుల రంగప్రవేశంతో సద్దుమణిగింది.



# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్...

**కొణిజర్ల,సూర్య( మేజర్ న్యూస్)**



పార్లమెంట్ ఎన్నికల వెళ్ల సోమవారం నిర్వహించిన ఎన్నికలు (పోలింగ్) ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ కార్యక్రమం సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించే పోలింగ్ కేంద్రాల ఓట్ల సరళిని పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన బి ఆర్ ఎస్ పార్టీ,కాంగ్రెస్, అభ్యర్థులు నామ. నాగేశ్వరావు, రామసహాయం. రఘురాం రెడ్డి పరిశీలించగా,బీజేపీ పార్టీ అభ్యర్థి తాంధ్ర. వినోద్ రావు సతీమణి వినీల రావు కేంద్రాలను పరిశీలించారు. ఏర్పాటుచేసినపోలింగ్ కేంద్రాలలో లైటింగ్ సరిగా కనిపించక ఓటర్లకు ఇబ్బంది అవుతుందని కేంద్రాలను పరిశీలించిన నామ అధికారులకు పలుసుచనలు చేశారు. మండలంలో మొత్తం 49026 ఓటర్లు ఉండగా సాయంత్రం 5.30 నిమిషాల



సమయంలో 80.05 శాతం ఓట్లు మాత్రమే తమ ఓటును వినియోగించుకున్నారు. మండలంలోని 27 గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన 60 పోలింగ్ కేంద్రాలలో వివిధ ఓదాలో ఉన్న సిబ్బంది,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి స్థానిక తహసీల్దార్ తఫజుల్ హుస్సేన్ పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిసింది. ఓప్రదాన పార్టీకి చెందిన ఒకటి రెండు చోట్ల మాత్రం ఏజెంట్ లు సపోర్ట్ లేకపోవడంతో సంబంధిత పార్టీ నాయకులు ఆలోచనలో పడ్డట్టు సమాచారం. ఆపార్టీకి చెందిన అభ్యర్థి పోలింగ్ కేంద్రాల పరిశీలనలో భాగంగా ఏపార్టీకి చెందిన ఏజెంట్లు అంటూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయతగా పలకరించారు. ఎది ఏమైనా

## తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది

**పులి సంయుక్త. రేమల్లిశివలక్ష్మి.**





**వైరా. సూర్యమేజర్ న్యూస్:**

తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పులి సంయుక్త రేమల్లిశివలక్ష్మి. తెలిపారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి పాఠశాలలో యువత పెద్ద ఎత్తున ఓటు హక్కును వినియోగించుకునేందుకు తరలివచ్చారు . ఈ సందర్భంగా తొలిసారి ఓటు రావడంతో మొదటిసారి ఓటు వేసిన యువతి పులి సంయుక్త మాట్లాడుతూ ఎంతో సంతోషంగా ఉంది. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటు హక్కు అని అలాంటి ఓటు హక్కు వినియోగించుకోవడం మనందరి బాధ్యత అనిఅదేవిధముగా మండల పరిదిఅష్ణగుర్తికి చెందిన రేమల్లి శివలక్ష్మి. తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఆర్.జే. సి కృష్ణ

**ఖమ్మం (సూర్య బ్యూరో)**



పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం ఎస్బిఐటి విద్యాసంస్థల అధినేత ఆర్.జే.సి కృష్ణ తన ఓటు హక్కును వినియో గించుకున్నారు. ప్రజాస్వామ్యంలో అతి విలువైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని కోరారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దంపతులు



## సరదాగా బావిలో ఈతకు వెళ్లి యువకుడు అనంత లోకాలకు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని గోవిందా తండా గ్రామం వేసవికాలం కావడంతో సరదాగా స్నేహితులతో కలిసి బావిలో ఈతకు వెళ్లి యువకుడు మృతి చెందిన ఘటన సింగరేణి మండలంలో చోటు చేసుకుంది. గోవింద తండా మాదారం స్థానికుల కథనం ప్రకారం మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన తాటి కృష్ణ,స్వరూప దంపతుల కుమారుడు తాటి సంతోష్(25) సోమవారం మధ్యాహ్నం 3 గంటల స్నేహితులతో కలిసి కలిసి మాదారం గ్రామపంచాయతీ నుంచి గోవింద్ తండా వెళ్ళు దారి సమీపంలో కుంట పక్కన బావిలో ఈత కొడుతూ లోతు తెలియక సంతోష్ బావిలో మునిగి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పక్కనే ఉన్న స్నేహితులు కేరింతలు వేయడంతో సంతోష్ ని కాపాడే కొందరు ప్రయత్నించిన చివరకు సంతోష్ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు సంతోష్ హమాలీ పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తాడని గ్రామస్తులు తెలిపారు.

## సత్తుపల్లి నారాయణపురంలో ఓటు హక్కును కుటుంబ సమేతంగా వినియోగించుకున్న తుంబూరు దయాకర్ రెడ్డి



## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



## స్థానిక రాజేంద్రనగర్ జెడ్పి హైస్కూల్ లోని పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కు వినియోగించుకున్న ట్రాన్సజెండర్లు



# ఖమ్మం, మహబూబాబద్ ఎంపీ స్థానాలు గెలుస్తున్నాం

**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు ధీమా**

**కుటుంబ సమేతంగా ఖమ్మంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

18వ పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటు స్థానాలకు జరిగిన ఎన్నికలలో ఖమ్మం ఎంపీగా నామ నాగేశ్వరరావు, మహబూబాబాద్ ఎంపీగా మాలోత్ కవిత బీఆర్ఎస్ ఎంపీలుగా విజయం సాధిస్తారని ఎంపీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం ఎన్ ఎస్ టి రోడ్ లోని డా.బీ అర్ అంబేద్కర్ కాలేజీ లోని పోలింగ్ బూత్ లో కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఖమ్మం ఉమ్మడి జిల్లాతో పాటు మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి జరిగిన పోలింగ్ సరళిని పరిశీలిస్తే రెండు స్థానాల్లోనూ బీఆర్ఎస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించిన కేసీఆర్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకొని ఎన్నికల్లో టిఆర్ఎస్ కు మద్దతు పలకనున్నారని ఆయన అన్నారు. దేశంలోనే మరే రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలను అందించిన బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పకుండా మళ్లీ ప్రజా మద్దతుతో అధికారంలోకి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.



# ఖమ్మంలో గణనీయంగా పెరిగిన పోలింగ్ శాతం

## ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి





**ఖమ్మం,సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. సోమవారం మహబూబాబాద్ మండలం మాదాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం(బూత్ నంబర్ 282) లో ఓటేశారు.

**పలు పోలింగ్ కేంద్రాల సందర్శన**

నగరంలోని నృసింహస్వామి దేవాలయానికి సోమవారం ఉదయం వెళ్లి.. రామ సహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 57 వ డివిజన్ లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఆ తర్వాత బొక్కలగడ్డ, సుందరయ్య నగర్, శ్రీనివాస నగర్, ముస్తఫా నగర్, తుమ్మల గడ్డ, మామిళ్ళగూడెం, వీడివోస్ కాలనీ, బల్లేపల్లి, పాండురంగాపురం, రఘునాథపాలెం మండలం మంచుకొండ, ఈర్లపూడి, వీవీ. పాలెం, చింతకాని మండలం పొద్దుటూరు, చింతకాని, బోనకల్ మండలం రావినూతల, జానకీ పురం, వైరా మండలం పాలడుగు వైరా, రెబ్బవరం, తల్లాడ, ఏన్కూరు మండల కేంద్రాలు, జూలూరు పాడు మండలం పడమటి నరసింహాపురం పోలింగ్ సెంటర్ల ను సందర్శించారు. ఎన్నికల నియమావళిని పాటిస్తూ.. మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆయా కేంద్రాల్లో పోలింగ్ సరళని పరిశీలించారు. ఆయన వెంట వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నాయకులు బొర్రా రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

## సిబిఎస్ఈ టెన్త్,ఇంటర్ రిజల్ట్స్ లో హార్వెస్ట్ అగ్రస్థానం

**ఖమ్మం,సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం నగరంలోని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ టెన్త్ ,ఇంటర్ కాలేజ్ స్టూడెంట్స్ సిబిఎస్ఈ రిజల్ట్స్ లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల మేనేజ్మెంట్ తెలిపింది. టెన్త్ రిజల్ట్ లో 500 ల మార్కులకు గాను పి.అన్విదా రెడ్డి 493 మార్కులు సాధించించి స్కూల్ ను అగ్రస్థానంలో నిలిపినట్లు తెలిపారు.బి.పార్థవి (488),కె.ధాత్రిజ(487),¬ ఽ.ఫన్వక్ చౌదరి(486), వై.ఆశ్రీత సత్య,పి.సాయి అక్షిత(485),ఎం. అనన్య(483),కె.హర్షిత్,బి. లక్షిత (481) మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించినట్లు తెలిపారు.టెన్త్ క్లాస్ నుంచి సిబిఎస్ఈ పరీక్షకు 267 మంది అటెండవ్వగా...స్టూడెంట్స్ అందరూ వందశాతం రిజల్ట్స్ సాధించినట్లు పేర్కొన్నారు.58 మంది స్టూడెంట్స్ 450 మార్కులకు పైగా,138 మంది 400 ల మార్కులకు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు.అత్యుత్తమ మార్కులు సాధించిన స్టూడెంట్స్ ను హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్,ప్రిన్సిపల్ ఆర్.పార్వతి రెడ్డి అభినందించారు.

**12 లో హార్వెస్ట్ స్టూడెంట్స్ ప్రభంజనం....**

12 వ తరగతి సిబిఎస్ఈ రిజల్ట్స్ లో హార్వెస్ట్ స్టూడెంట్స్ అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల మేనేజ్మెంట్ తెలిపింది. ఎ. జీగ్నేష్ కృష్ణప్రసాద్ 500 ల మార్కులకు గాను 495 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచినట్లు తెలిపారు.జి.రాజ్ వర్ధన్(494),ఆర్.సాయి సంజయ్(485), పి.పునీత్(481), వి.జస్వంత్(480),ఎస్.లిఖిత్ సాయి(475)కె.ప్రణయ్ సంజన్(470) సాధించి విజయ దందుభి మోగించినట్లు చెప్పారు.పరీక్షకు 225 అటెండవ్వగా అందరూ వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.26 మంది స్టూడెంట్స్ 450 మార్కులకు పైగా,84 మంది 400 ల మార్కులకు పైగా రిజల్ట్స్ సాధించినట్లు పేర్కొన్నారు.సబ్జెక్టు ల వారిగా కూడా వంద శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించిన స్టూడెంట్స్ ను హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్,ప్రిన్సిపల్ ఆర్.పార్వతి రెడ్డి అభినందించారు.







## ఓటర్లు టిఆర్ఎస్ పక్షానే నిలిచారు నామ గెలుపు తథ్యం ఎమ్మెల్సీ తాత మధుసూదన్

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తన స్వగ్రామమైన తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామం లో ఓటు హక్కు వినియోగించుకున్న తాత మధుసూదన్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ జరిగిన తీరును బట్టి ఓటర్లు బీఆర్ఎస్ పక్షానే నిలిచారని అన్నారు. నామ అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నట్లు స్పష్టంచేశారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటర్ల మనోభావాలు తెలుసుకున్నానని , ఓటర్లు బీఆర్ఎస్ పార్టీ పక్షానే నిలిచి కెసిఆర్ కు అండగా ఉన్నట్లు తెలుస్తోందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నామ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు . గతంలో టిఆర్ఎస్ చేసిన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ,సంక్షేమ కార్యక్రమాలు ,పని చేసిన తీరు ,రైతు బిడ్డ గా నామాను జిల్లా ఓటర్లు ఆదరించారని భావిస్తున్నానని చెప్పారు . కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ,సంక్షేమ ఫలాలు అనుభవించిన ఖమ్మం జిల్లా ఓటర్లు టిఆర్ఎస్ ఓటు వేసి కేసీఆర్ కు అండగా నిలిచారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు . నామ నాగేశ్వరరావు రెండు సార్లు గెలిచి పార్లమెంట్ కు వెళ్లి ఎంపీగా ఎంతో అభివృద్ధి చేశాడని , జిల్లా సమస్యలు, రాష్ట్ర ప్రయోజనాల పైన కేంద్రాన్ని ప్రశ్నించి అనేక సమస్యలను పరిష్కరించారని చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు ,పెండింగ్ ప్రాజెక్టులు , రైల్వే ప్రాజెక్టులు, విభజన సమస్యల పైన గళమెత్తి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాడనని చెప్పారు ఈ జిల్లా రైతు బిడ్డ అయినా నామ నిత్యం జిల్లా ప్రజలతో ఉంటూ వారికి అండగా ఉండి వారితో మమేకమై ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకొని అండగా ఉంటాడు అని చెప్పారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు హామీలతో

# 80.34శాతం సత్తుపల్లి పోలింగ్

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సోమవారం సత్తుపల్లి నియోజకవర్గంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ పర్సంటేజ్ ఈ విధంగా ఉంది. మొత్తం ఓటర్లు 2,43,943 కాగా 1,95,979 ఓట్లు పోలవ్వగా వివిధ కారణాలతో ఓటు హక్కును 47949 మంది ఓటు హక్కును వినియోగించుకోలేదు. మొత్తం పర్సంటేజి 80.34 శాతం నమోదయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు. నియోజవర్గంలో మొత్తం ఓటర్లు 2, 43,943 మంది కాగా ఇందులో 1,18,490 మంది పురుషులు, 1,25,,441మంది మహిళలు,12మంది ఇతరులు ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది..అయితే ఇందులో కేవలం 80.34 శాతం మాత్రమే పోలింగ్ నమోదు కావడంతో గ్రామాల వారీగా సాగిన పోలింగ్ వివరాలు తెలియాల్సి ఉంది.











# జిల్లా లో ప్రశాంతంగా పోలింగ్



- ఉదయం బారులు తీరిన ఓటర్లు
- మధ్యాహ్నం మందకొడిగా,సాయంత్రం అంతంత మాత్రంగానే ముగిసిన పోలింగ్
- ఉదయం 6 గంటల నుండి,సాయంత్రం 6 గంటల వరకు సాగిన పోలింగ్
- ఖమ్మం నియోజకవర్గ పోలింగ్ 62.50 శాతం
- సత్తుపల్లి నియోజకవర్గం 80.00శాతం
- మధిర నియోజకవర్గం 81.30శాతం
- వైరా నియోజకవర్గం 80.56శాతం
- పాలేరు 83.30శాతం
- కొత్తగూడెం నియోజకవర్గం 66.17 శాతం
- అశ్వారావుపేట నియోజకవర్గం 80.36

**ఖమ్మం, సూర్య బ్యూరో**

తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా భావించిన ఖమ్మం లోక్ సభ ఎన్నిక జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. సోమవారం జరిగిన ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ శాతం ఖమ్మం నియోజకవర్గ పోలింగ్ 62.50 శాతం, సత్తుపల్లి నియోజకవర్గం 80.00శాతం, మధిర నియోజకవర్గం 81.30శాతం, వైరా నియోజకవర్గం 80.56శాతం, పాలేరు 83.30శాతం , కొత్తగూడెం నియోజకవర్గం 66.17 శాతం,అశ్వారావుపేట నియోజకవర్గం 80.36 శాతం నమోదవ్వగా.. జిల్లా మొత్తం మీద 75.19శాతం ఓటింగ్ నమోదైంది...ఉదయం పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు భారిగా హజరవ్వటంతో పోలింగ్ పెరుగుతుందనుకోగా మద్యాహ్నం సమయంలో పోలింగ్ మందకొండిగా సాగింది.ఎండ తీవ్రతతో ఓటర్లు ఇండ్లకే పరిమితం కాగా సాయంత్రం మరలా ఓటర్లు బారులు తీరారు.ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల కు పోలింగ్ ముగిసే సమయానికి ఓటింగ్ శాతం బారీగా తగ్గింది...ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించే ప్రక్రియలో అధికారుల నిర్లక్ష్యం కనిపించింది.ఓటుపై అవగాహన కల్పించటంలో పూర్తిగా విఫలమైనారు.











## క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం,సూర్య మేజర్ న్యూస్**

లోకసభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను పోలీసు కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ఖమ్మం రూరల్ డివిజన్ పరిధిలోని యం.వి.పాలెం, తెల్దారుపల్లి, పిండిప్రోలు, కాచిరాజుగూడెం, ఖమ్మం నగరంలోని రమణగుట్ట, SR& BGNR కాలేజ్, వైరా , ఏన్కూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలపై పోలింగ్ అధికారులతో మాట్లాడారు. ఏవరికి ఇబ్బందులు లేకుండా వరుస క్రమంలో వెళ్లి ఓటును వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు. క్రమపద్ధతిలో పోలింగ్ బూత్ లోనికి ఓటర్లను అనుమతించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. అలాగే ఓటు వేసిన వారిని పోలింగ్ కేంద్రాలలో వేచి ఉండకుండా బయటకు పంపించాలన్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరంలోనే ఓటింగ్‌కు వచ్చేవారి వాహనాల పార్కింగ్ చేసుకునేలా, పోలింగ్ స్టేషన్లకు వచ్చిపోయే వారికి అంతరాయం కలగకుండా అన్నిచర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల బందోబస్తు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.





**ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లో ఏర్పాటు చేసిన రిసిప్షన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రిని అప్పగిస్తున్న పోలింగ్ సిబ్బంది. ప్రక్రియను పరిశీలిస్తున్న ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

**-నేను అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నా**

**-ఓటర్లు నా పక్షానే నిలిచారు**

**-నేను చేసిన అభివృద్దే నన్ను గెలిపిస్తుంది**

**-నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు**

**-బీఆర్ ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**

















**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా బి ఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరావు నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటర్లను కలిసి పోలింగ్ సరళిని పరిశీలించారు . ఈ సందర్భంగా ఓటర్లు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే ఫోన్ లో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు .వైరా మండలం తాటిపూడి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి నప్పుడు గదిలో ఒక ట్యూబ్ లైట్ మాత్రమే ఉండడం వల్ల సరిగా కనిపించడం లేదని ఓటర్లు సమస్యను నామ దృష్టికి తీసుకురాగా నామ సత్వరమే స్పందించి కలెక్టర్ కి ఫోన్ చేసి సమస్యను వివరించి, పరిష్కరించారు .ఖమ్మం కవిత పేజీ కాలేజీ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించు కున్న నామ నాగేశ్వరరావు తర్వాత పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడుపరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన ఖమ్మం కవిత పిజి కాలేజ్ పోలింగ్ కేంద్రంతో పాటు శాంతి నగర్, ఎస్ ఆర్ బి జి ఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పోలింగ్ కేంద్రంతో పాటు తనికెళ్ళ ,కొణిజర్ల, వైరా, సోమవరం ,రెబ్బవరం,తాటిపూడి ,తల్లాడ ,అన్నారుగూడెం ,బోనకల్ మండలం రావినూతల, ముష్టికుంట్ల, చింతకాని మండలం నాగులవంచ తదితర పోలింగ్ కేంద్రాలను నామ నాగేశ్వరరావు సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించారు .పోలింగ్ శాతాన్ని అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు .

నేనే గెలుస్తున్నా

ఈ సందర్భంగా నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలింగ్ జరిగిన తీరును బట్టి ఓటర్లు బీఆర్ఎస్ పక్షానే నిలిచారని అన్నారు. తాను అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నట్లు నామ స్పష్టంచేశారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటర్ల మనోభావాలు తెలుసుకున్నానని ,ఓటర్లు బీఆర్ఎస్ పార్టీ పక్షానే నిలిచి కెసిఆర్ కు అండగా ఉన్నట్లు తెలుస్తోందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తాను అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు .తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ,సంక్షేమ కార్యక్రమాలు ,పని చేసిన తీరు ,రైతు బిడ్డ గా తనను జిల్లా ఓటర్లు ఆదరించారని భావిస్తున్నానని చెప్పారు .కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ,సంక్షేమ ఫలాలు అనుభవించిన ఖమ్మం జిల్లా ఓటర్లు తనకు ఓటు వేసి కేసీఆర్ కు అండగా నిలిచారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు .తాను రెండు సార్లు గెలిచి పార్లమెంట్ కు వెళ్లి ఎంపీగా ఎంతో అభివృద్ధి చేశానని, జిల్లా సమస్యలు, రాష్ట్ర ప్రయోజనాల పైన కేంద్రాన్ని ప్రశ్నించి అనేక సమస్యలను పరిష్కరించానని చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు ,పెండింగ్ ప్రాజెక్టులు , రైల్వే ప్రాజెక్టులు, విభజన సమస్యల పైన గళమెత్తి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడానని చెప్పారు ఈ జిల్లా రైతు బిడ్డ నైన తాను నిత్యం జిల్లా ప్రజలతో ఉంటూ వారికి అండగా ఉండి వారితో మమేకమై ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకొని అండగా ఉన్నానని చెప్పారు. గత ఎన్నికల్లో మోసపూరిత హామీలతో ప్రజల వంచించిన కాంగ్రెస్ పార్లమెంటు ఎన్నికల్లో ఘోర పరాజయం చవి చూడటం ఖాయమని తేలిపోయిందనిన నామ స్పష్టం చేశారు .తనకు ఓటు వేసిన ఖమ్మం జిల్లా ఓటర్ల అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నామ పేర్కొన్నారు .అలాగే తన విజయం కోసం మొదటి నుంచి చివరి వరకు రేయింబవళ్లు తనకు అండగా నిలిచి క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పని చేసిన జిల్లా, మండల , గ్రామ, బూత్ స్థాయి నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలుతెలియజేస్తున్నానని నామ పేర్కొన్నారు.

**ఖమ్మం కవిత పేజీ కాలేజ్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న నామ నాగేశ్వరరావు , వారి కుటుంబ సభ్యులు**

ఖమ్మం నగరం లోని ఎన్ ఎస్ టీ రోడ్డు లో ఉన్న కవిత పీజీ కళాశాల లోని పోలింగ్ బూత్ లో బీ.ఆర్.యస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు - చిన్నమ్మ దంపతులుతో పాటు వారి కుటుంబ సభ్యులు నామ సీతయ్య, నామ రామారావు, నామ కృష్ణయ్య, నామ పృధ్వి తేజ, నామ భవ్య తేజ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఘనంగా రోజ్ వేణు దంపతుల వివాహోత్సవ వేడుకలు





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మే (13) :** మండల పరిధి రఘునాదగూడెం గ్రామానికి చెందిన సీనియర్ ఫోటో గ్రాఫర్, పాత్రికేయ మిత్రులు జానపాటి రోజు వేణు సావిత్రిల వివాహోత్సవ వేడుకలను గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా వారు వివాహత్సవ సందర్భంగా కల్లూరు ఆర్టీసీ, బస్టాండులో రోజురోజుకు పెరుగుతున్న అధిక ఉష్ణోగ్రతలు వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఉండాలని ఉద్దేశ్యంతో ప్రయాణికులకు వారి చేతుల మీదుగా సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు.అనంతరం వారి కుమార్తెలు (సుష్మ , ఎం బి బి ఎస్ మొదటి,ద్వితీయ సంవత్సరంలలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణురాలు, దీప్తి,ఎం కామ్) ల సౌజన్యంతో 60 రోజులు మజ్జిగ పంపిణీ కార్యక్రమం లో భాగంగా 42వ, రోజు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం పట్ల ప్రయాణికులు, సత్తుపల్లి ఆర్ టీ సీ తరపున కల్లూరు ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల తరపున రోజ్ వేణు -సావిత్రి దంపతులకు ప్రత్యేకంగా వివాహ ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.వారి కుమార్తెలు సుష్మ,దీప్తి లు మరెన్నో ఉన్నతమైన విద్యలో రాణిస్తూ ఒక ఉన్నతమైన స్తానంలో ఉండి ప్రజలకు వారు మంచి సేవలను అందించాలని వారు కోరారు. అందులో భాగంగా వారికి వారి కుటుంబ సభ్యులు అందరికీ పేరు పేరున సత్తుపల్లి ఆర్ టీ సీ సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆనందరావు,నాగరాజు,ఆదూ రి ప్రభాకర్,జానపాటి శృతి కీర్తి జస్వంత్ నల్లగట్ల అన్విక్ , ప్రయాణికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గాల వారీగా విస్తృతంగా పోలింగ్ సరళిని పరిశీలించిన

## - స్వతంత్ర అభ్యర్థి జోగ్ రాం నాయక్







**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

మే 13 ఖమ్మం నగరం, ఖమ్మం పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి తేజావత్ జోగ్ రాం నాయక్ నియోజకవర్గాల వారీగా పాలేరు నియోజకవర్గంలోని చంద్రు తండాలో పోలింగ్ సరళిని పరిశీలించారు అదేవిధంగా ఖమ్మం నియోజకవర్గంలోని నయాబజార్ జూనియర్ కాలేజీలో ఇందిరానగర్ హైస్కూల్ నందు పోలింగ్ సరళిని పరిశీలించారు మధిర నియోజకవర్గం లో వందనం గ్రామంలో పోలింగ్ ఎలక్షన్ ఆఫీసర్లను పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు వైరా నియోజకవర్గంలోని కొనిజర్ల,వైరా జూలూరుపాడు పోలింగ్ పోలింగ్ సరళని పరిశీలించారు సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ ప్రభుత్వ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించారు కొత్తగూడెం నియోజకవర్గంలోని సుంచుపల్లి, పాల్వంచ శేఖరం బంజారా, అశ్వరావుపేట నియోజకవర్గంలోని సుబ్బన్న పల్లి గ్రామంలో పోలింగ్ సరళిని పరిశీలించారు ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం లోని ఏడు నియోజకవర్గాల పోలింగ్ బూత్ లను పరిశీలించి అభ్యర్థి విజిటింగ్ బుక్ లో సంతకం చేశారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న స్వతంత్ర అభ్యర్థి కాశిమళ్ల



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

మే 13 ఖమ్మం నగరం ఖమ్మం పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన కాశిమళ్ల నాగేశ్వరరావు తన ఓటు హక్కును వైయస్సార్ నగర్ పోలింగ్ బూత్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ కార్యక్రమంలో కాశిమల్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడం ఒక కొత్త అనుభూతిని పొందానని రాబోయే రోజుల్లో పేదల కోసం పనిచేసే ఒక కార్యకర్తగా ఉంటానని పేద ప్రజల కోసం అండగా ఉంటానని కేంద్రంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత ప్రజలకు మేలు జరిగే విధంగా పనిచేయాలని వారి కోసం నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని నన్ను గుర్తించి నాకు అవకాశాలు కల్పిస్తే వారితో కలిసి పని చేస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా నాకు ఓటు వేసిన ఖమ్మం జిల్లా ప్రజలందరికీ నా యొక్క కృతజ్ఞతలు



బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ ఖమ్మం జిల్లా పరిషత్ లోని పోలింగ్ బూత్ లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు

## మీడియా మిత్రులకు తాండ్ర వినోద్ రావు కృతజ్ఞతలు



**సూర్య మేజర్ న్యూస్**

బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా నాకు మీరు అందించిన సహకారం మరువలేనిది. సేవారంగం నుంచి రాజకీయ రంగానికి వచ్చిన క్షణం నుంచి ప్రచార పర్వం వరకూ ప్రతి దశలో మీరు అందించిన సహాయ సహకారాలు అమూల్యమైనవి. మీరు నా మేలు కోరి సూచనలు, సలహాలు ఇచ్చి ప్రోత్సహించారు. అద్భుతమైన కవరేజ్ తో నన్ను ప్రజల దగ్గరకు చేర్చడంలో కీలక పాత్ర పోషించిన ప్రింట్, టెలివిజన్ ఛానళ్ల యాజమాన్యాలకు, జర్నలిస్టులకు, యూ ట్యూబ్ ఛానళ్ళ నిర్వాహకులకు, ఈ – న్యూస్ పేపర్ల ఎడిటర్లకు అందరికీ ధన్యవాదాలు. మిత్రులారా, సమయాభావం వల్ల మీ అందరినీ వ్యక్తిగతంగా కలుసుకోలేకపోయాను. దాన్ని మీరు అన్యదా భావించకండి. మీకు, మీ కుటుంబ సభ్యులకు నా శుభాకాంక్షలు. త్వరలో మనం కలుసుకుందాం.

మీ
వినోద్ రావు తాండ్ర,
ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి.

## పోలింగ్ బూత్లను సందర్శించిన శివరామకృష్ణ (శివన్న)



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

సోమవారం పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చావా శివరామకృష్ణ పాలేరు నియోజకవర్గ లోని తిరు మలాయపాలెంకోక్కిరిని,ఎర్రగడ్డ,గోపాలపురం,తాళ్ళచెరువు ,నియోజక వర్గంలో ఉన్న అన్ని బూతులకు తిరుగుతూఇప్పటివరకు ఆయన పోలింగ్ పర్సంటేజ్ ను తెలుసుకున్నారుఈవీఎం మిషన్లో పని తీరుపైఅడిగితెలుసుకున్నారుఓటువినియోగించుకుంటున్నసభ్యులతోఆ ప్యాయంగాపలకరించారుఈ పర్యటనలో తిరుమలాయ పాలెం సిపిఎంనాయకులు కొమ్ము్రశీను ,తిరుమలాయపాలెం సిపిఐ మండల నాయకులు బత్తులరాధాకృష్ణ కొక్కిరేణి మాజీ ఉపసర్పంచ్, ఉపేందర్ కొక్కరేని ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, చింతలపూడి రామారావు బెల్లం శ్రీధర్ బెల్లం రమేష్ గుండమల్ల మోహన్ రావు శివరామకృష్ణ (శివన్న )యువసేన సభ్యులు కుమ్మరికుంట్ల నాగరాజు పోలేపొంగు నరసింహారావు నియోజకవర్గ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# రాయమాదారంలో గ్రామస్తులు ఆందోళన

### –అధికారుల చొరవతో విరమణ



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం రాయమాదారం గ్రామంలో సోమవారం గ్రామస్తులు పోలింగ్ ను బహిష్కరించి ఆందోళన చేశారు. గ్రామ సమీపంలోని ఎన్ఎస్పి కాలువపై వంతెన లేకపోవడం వల్ల ఎన్నో ఏళ్ల నుంచి రైతులు తమ పొలాలకు వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారు.ఈ సమస్యను పలుమార్లు అధికారులు,ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది.కాలువ అవతల వైపు ఉన్న పొలాలకు వెళ్లాలంటే వంతెన లేకపోవడం వల్ల చుట్టూ ఏడు కిలోమీటర్లు తిరిగి రావాల్సి వస్తున్నది.వర్షాకాలం రైతుల ఇబ్బందులు వర్ణనాతీతం. దీంతో గ్రామస్తులు ఈ సమస్య పరిష్కారం కోసం పోలింగ్ ను బహిష్కరించి పోలింగ్ కేంద్రం ఎదుట రోడ్డుపై బైఠాయించారు. సమాచారం తెలుసుకున్న తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎండిఓ రమేష్,ఎస్సై బాదావత్ రవి సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు.ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారుల చొరవతో గ్రామస్తులు ఆందోళన విరమించి పోలింగ్ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముక్తి లక్ష్మీనారాయణ,సత్యనారాయణ రెడ్డి ,కొనకంచి వెంకటేశ్వర్లు, జక్కంపూడి శ్రీనివాసరావు ,కృష్ణారావు ,జహంగీర్, నరసింహారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ పార్లమెంట్ ఎన్నికలు







**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

సోమవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా, ఉదయం నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చారు. పోలింగ్ ముగిసే వరకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లోనితిరుమలాయపాలెం కొక్కిరేణి ఎర్రగడ్డ గోపాలపురం ఓటర్లంతా ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల వద్ద గంటల తరబడి క్యూ లైన్లలలో నిల్చొని,తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వృద్ధులకు వికలాంగులకు వీల్ చైర్ లాంటి సౌకర్యాలు కూడా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పతిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేసారు. ఉదయం ఏడుగంటలకు ప్రారంభం అయిన పోలింగ్ ప్రశాంతంగా కొనసాగినప్పటికీ వివిధ గ్రామాల్లోని పలు పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ యంత్రాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి, వెంటనే అధికారులు అక్కడికి చేరుకొని ఆ సమస్యను పరిష్కరించగా, పోలింగ్ కొంత ఆలాస్యంగా ప్రారంభమైంది. గ్రామాల్లో ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ,సాయంత్రం ఐదు గంటలకు పోలింగ్ సమయం ముగియడంతో, పోలింగ్ అధికారులు ఈవిఎం లతో పాటు వివిప్యాట్ యంత్రాలను అఫ్ చేసి, వాటిని వెబ్ కాస్టింగ్ నడుమ జాగ్రత్తగా, వాటి వాటి డబ్బాలలో భద్రపరచి, సీజ్ చేసి, స్ట్రాంగ్ రూమ్ కు తరలించారు.

# సీబీఎస్ఈ ఫలితాల్లో న్యూ లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల ప్రభంజనం

### –విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**



సోమవారం ప్రకటించిన సీబీఎస్ఈ పదవ తరగతి సీబీఎస్ఈ ప్లస్ టు పరీక్ష ఫలితాల్లో వైరాలోని న్యూ ఈరా వారి యూనిటీ ఫ్లవర్స్ విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. సీబీఎస్ఈ ప్లస్ టు ఫలితాల్లో ఈ పాఠశాలకు చెందిన కుర్ర స్వాత్య 500 మార్కులకు గాను 482( 97%) మార్కులు సాధించి తన ప్రతిభను ఘనపరిచి జాతీయస్థాయిలోసత్తా చాటింది. అదేవిధంగా కొప్పురావూరి తేజస్విని 95% జాన ప్రద్యుమ్న94 బీరెల్లి వెంకట కృష్ణ 93% వడ్డే శ్రీముఖి 91% మార్కులు సాధించారు. ఈ పాఠశాల సీబీఎస్ఈ ప్లస్ 2 ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించింది. మొత్తం 66మంది విద్యార్థుల్లో 65 మంది మొదటి శ్రేణిలో ఒక విద్యార్థి ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. పదవ తరగతి ఫలితాల్లో కూడా ఈ పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. తేజ్ చరణ్ 500 మార్కులకు 488 మార్కులతో 98% ఉత్తీర్ణత సాధించారు. కె ఈశ్వర్ 96 భూక్య ఠాగూర్95. ఏ అన్సిక 95. వై తోషిని శ్రీలక్ష్మి 94 టి వివేక్ నందు 94 వి సాయి చరిత 94 టీ కీర్తన సిహెచ్ యజ్ఞ త్రివేణి చావాసాయి కృష్ణ. లు 92 యు అక్షర సిరి డి ఉజ్వల్ చౌదరి గౌతమ్ కుమార్ 91 ఎన్ శ్రీజ జె వివేక్ ఏ సాయి ఉద్వల్ లు 90 శాతం మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరస్పాండెంట్ డాక్టర్, పోతినేనిభూమేశ్వరరావు పోతినేనిభూమేశ్వరరావు. మాట్లాడుతూ సీబీఎస్ఈ ప్లస్ టు మొదటి బ్యాచ్ లోనే తమ విద్యార్థులు క్రమశిక్షణగా కష్టపడి చదివి జాతీయస్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి వైరాకే ప్రత్యేక గుర్తింపు తెచ్చారని కొనియాడారు. అదేవిధంగా పదవ తరగతిలో కూడా అద్భుత ఫలితాలు సాధించామన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకవిద్యార్థులను కాస్పాండెంట్ పోతినేని భూమేశ్వరరావు. డైరెక్టర్లు కాపా మురళీకృష్ణ. కుర్ర సుమన్ లగడపాటి ప్రభాకర్ రావు. స్కూల్ ప్రిన్సిపాల్ షాజీమాథ్యూ. ఏఓ నరసింహారావు. ఉపాధ్యాయులు అభినందించారు.

# కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

## -షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** 2024-25 విద్యా సంవత్సరమునకు షెడ్యూల్డు కులాల అభివృద్ధిశాఖచే నిర్వహించబడు కార్పోరేట్ కళాశాలల ప్రవేశము కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 2024 మార్చిలో 10వ తరగతి పరీక్షలలో 7.0 జిపిఏ కంటే ఎక్కువ మార్కులు వచ్చిన ఎస్సి,ఎస్టీ,బి.సి,ఇ.బి.సి. మైనార్టీ , డిజేబుల్డ్ గ్రామీణ ప్రాంత విద్యార్థులు తెలంగాణ ఈపాస్ వెబ్సైట్ %www.telanganaepass.cgg.gov.in% లో ఈ మే 15 వ తేదీ నుంచి 30 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు ప్రభుత్వ, ఎయిడెడ్, ఆశ్రమ, ప్రభుత్వ వసతిగృహాలు, కెజిబివి పాఠశాలలు, ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, నవోదయ, ఆదర్శ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు అని అర్హత కలిగిన విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా గడిచిన ఏడు సంవత్సరముల స్టడీ సర్టిఫికెట్స్, మీ సేవా నుండి పొందిన కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము, 10వ తరగతి మెమో, ఆధార్ కార్డు, రేషన్ కార్డు అప్లోడ్ చేయాలని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకము నందు ఉత్తీర్ణులైన విద్యార్థులు , సిబియస్ఇ ప్రభుత్వ పాఠశాలల్లో కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయములలో చదివిన విద్యార్థులు వారి యస్.యస్.సి. వివరములను కార్యాలయం పనిదినములలో ఉపసంచాలకుల వారి కార్యాలయం, షెడ్యూల్డు కులముల అభివృద్ధిశాఖ, ఐ.డి.ఒ.సి. నూతన కలెక్టరేట్ ప్రాంగణం, వి.వెంకటాయపాలెం, ఖమ్మం వారిని సంప్రదించి ఆన్లైన్లో(ఈ-పాస్ వెబ్సైట్) వారి వివరములు నమోదు చేసుకావాలని తెలిపారు.

# బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయం కోసం పాటుపడిన తెలుగు తమ్ముళ్లు



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

మే 13 ఖమ్మం నగరం ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో తెలుగుదేశం జనసేన బీజేపీ ల ఉమ్మడి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపు ఖాయమని తెలుగు దేశం జిల్లా ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్, ప్రధాన కార్య దర్శి కేతినేని హరీష్, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, మహిళా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి చుండూరు రాజ రాజేశ్వరి, జిల్లా పార్టీ కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్, జిల్లా పార్టీ నాయకులు పాలడుగు కృష్ణ ప్రసాద్, కర్నాటి అశ్వని కుమార్, చావ నరేందర్, చల్లగుండ్ల రమేష్ లు అన్నారు. మండుతున్న ఎండలు కూడా లెక్కచేయకుండా డబ్బు కట్టలను పట్టించుకోకుండా అధికార పార్టీ కుట్రలను చేదించుకొని బీజేపీ కమలం గుర్తు మీద ఓటు వేయడానిని చూస్తూ ఉంటే తెలుగు జాతి పునర్నిర్మాణం కొరకు చంద్రబాబు చేస్తున్న కృషి పలిస్తున్నట్లు ఉన్నదని నిరూపితమౌతుంది మరోసారి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాగానే ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని అన్ని సాగు నీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయడం జరుగుతుంది. ముఖ్యంగా చంద్రబాబు ప్రణాళిక లో భాగంగా వెలుగులోకి వచ్చిన ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన ప్రాంతాల వర ప్రదాయిని సీతారామ ప్రాజెక్టు కి జాతీయ హెూదా తీసుకొచ్చి నిధులు విడుదల చెపిస్తామని ఖమ్మం ప్రజల రుణం తీరుస్తామనీ మేము ఖమ్మం ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

# మండలంలో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంటు ఎన్నికలు









**ఏన్కూరు,సూర్య మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా జరిగా యి.ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఎన్నికలు 11.గంటలకు 36.63.శాతం మాత్రమే ఓటింగ్ నమోదయింది.ఉదయం పనులకు వెళ్లిన కూలీలంతా మధ్యా హ్నం వచ్చిన తర్వాత వారంతా ఓటు హక్కును వినియోగించుకున్నారు.మధ్యాహ్నం ఒంటి గంట వరకు16.వేల77 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 58.11% ఓటింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.ఉదయం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం..ఇతరత్రా పనులకు వెళ్లిన కూలీలు అంతా వచ్చి వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఆ తర్వాత పోలింగ్ తిరిగి పుంచుకుంది.సాయంత్రం ఆరు.గంటల వరకు జరిగిన పోలింగ్ లో 22 వేల 217 మంది ఓటర్లు ఓటు వినియోగించుకోగా..80.30%శాతం నమోదైనట్లు అధి కారులు తెలిపారు. ఏన్కూరు మండలంలో మొత్తం 25 గ్రామపంచాయతీలలో ఎ లాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.వికలాంగులు-వృద్ధులు వారంతా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టారు.మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల..తూతక లింగన్న పేట..రాయమాదారం..బురదరాఘవపురం..తదితర గ్రామాలలో ని పాఠశాలలో ఏ ర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డిసిపి అడ్మిన్ నరేష్ సందర్శించి..నమోదైన ఎన్నికల శాతాన్ని చార్ట్ పై పరిశీలించి మండల తహసిల్దార్ శేషగిరిరావుతో మాట్లాడారు.ఖమ్మం పార్లమెంటు బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు,ఖమ్మం పార్ల మెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి,వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్, పోలింగ్ కేంద్రాల ను సందర్శించి పోలింగ్ స రళి ని కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాం ఛ నీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ.బాదావత్తు రవి భద్రత కల్పించారు.దూ ర ప్రాంతాల నుంచి కొందరు ఓటర్లు తరలి రాగా మొట్టమొదటిసారిగా ఓటు హక్కు ను వినియోగించుకున్న డిగ్రీ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.తొలిసారి చూపు డు వేలికి అధికారులు అద్దిన సిరా చుక్కను చూసి మురిసి పోయారు. ఆయా కేంద్రాల వద్ద వాలంటీర్లు దివ్యాంగులను పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు వీల్ చైర్ ల లో కూర్చోబెట్టి తీసుకువెళ్లారు.ఈవీఎంలో పైన ఉన్న ఫోటోల్లో అభ్యర్థుల ఎన్నికల గుర్తులు వృద్ధులకు కొంత మేరకు మసక-మసక గా కనిపించకపోవడంతో ఇబ్బందు లు పడ్డారు. కొంత మంది వృద్ధ దివ్యాంగ మహిళలు నాకు నీవు తోడు..నేను నీకు తోడు అంటూ ఒకరి చెయ్యి మరొకరు పట్టుకుని చేతి కర్రల సహాయంతో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో వృద్ధులను ఏన్కూరు ఎస్ ఐ బాదా వత్తు రవి వీల్ చైర్ లో కూర్చోబెట్టుకొని పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకువెళ్లారు.మండలంలోని ఆయా పోలింగ్ కేంద్రాల వ ద్ద ఓటర్లు బారులు తీరి..ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో సెక్టా ర్ ఆఫీసర్లు ఎమ్మార్వో సిహెచ్. శేషగిరిరావు,ఎంపీడీవో ఎస్ రమేష్,రూట్ ఆఫీ సర్లు ఎంఈఓ దుగ్గిరాల జయరాజు,ఏఈఓ నరసింహారావు, ఆర్ అండ్ బి ఏ ఈ ప్రవీణ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 32 గ్రామపంచాయతీలో 59 పోలింగ్ కేంద్రాల్లో

## -వృద్ధులు,వికలాంగుల కోసం ఉచిత ఆటో సౌకర్యం ఏర్పాటు

## -గ్రామాల్లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్







**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి.మండలం లోని ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ దాదాపు గా పూర్తి కావొచ్చింది.గువ్వలగూడెం లోని చిన్న ఘర్షణ మినహా ప్రశాంతంగా జరిగాయి. పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు పోలింగ్ సరళి ని పరిశీలించారు. పార్టీ నాయకులను కలిసి పోలింగ్ శాతం పెంచాలని పలువురు కు సూచించారు. రాజేశ్వరపురం, మంద్రాజుపల్లి తదితర గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను ఖమ్మం రూరల్ ఏసీపీ తిరపతిరెడ్డి సందర్శించారు.ఎలాంటి ఘర్షణలు జరగకుండా చూడాలని ఆదేశించారు. మండలం లోని సింగారెడ్డిపాలెం మహిళ ఆదర్శ పోలింగ్ కేంద్రంగా ఎంపిక చేశారు.కానీ అక్కడ ఏర్పాటు చేయాల్సిన కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయటంలో అధికారులు విఫలమయ్యారు. మండలంలో 32 గ్రామపంచాయతీలలో 59 పోలింగ్ కేంద్రాల్లో 77% పోలింగ్ శాతం జరిగింది. వయోవృద్ధులు,వికలాంగుల కోసం ఉచిత ఆటోలు ఏర్పాటు చేశారు. మండలంలో ఎన్నికల ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# పినపాక నియోజకవర్గం లో ప్రశాంతంగా కొనసాగిన పోలింగ్





**-65.91 శాతం పోలింగ్ నమోదు**
**-అసిస్టెంట్ ఎన్నికలరిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్.**

పినపాక,సూర్య (మేజర్ న్యూస్)- పినపాక నియోజకవర్గంలో మహబూబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల్లో భాగంగా పినపాక శాసనసభ నియోజకవర్గంలో 65.91 ఓటింగ్ శాతం నమోదు అయినట్లు ఎన్ని అసిస్టెంట్ ఎన్నికలు ఫలితాలు ప్రతీక్ జైన్ వెల్లడించారు. ఏజెన్సీ ప్రాంతం నక్సల్స్ ప్రభావిత ప్రాంతం కావడంతో ఉదయం ఏడు గంటలకే ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం నాలుగు గంటలకు ముగుస్తుంది అసలే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు బార్లు తీరారు. పినపాక నియోజకవర్గం లో మొత్తం 250 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 30 సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలు గుర్తించారు. ఇక్కడ ప్రత్యేక అబ్జర్వర్లను 60 మంది నియమించారు. మణుగూరు డిఎస్పి వంగా రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో 800 మంది గ్రేహౌండ్స్ ,పారా మిలిటరీ, సి ఆర్ పి ఎఫ్ బలగాలు, స్థానిక పోలీసులతో కలిసి భారీ బందోబస్తు నిర్వహించారు. మొత్తం 1300 మంది సిబ్బంది ఈ ఎన్నికల్లో విధులు నిర్వహించారు. ఏజెన్సీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తుగా గత రెండు రోజుల నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆధ్వర్యంలో అడవులను బలగాలు జల్లెడ పట్టాయి.

## ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల ప్రక్రియ





మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)- మణుగూరు అశ్వాపురం మండలాలలో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. ఈ ఎన్నికల్లో మణుగూరు మండలంలో 68, అశ్వాపురం 41 ఆయా మండలాలలో ఎక్కువ శాతం ఏజెన్సీ ప్రాంతంలో పోలింగ్ కేంద్రాలు ఉన్నప్పటికీని పోలింగ్ కేంద్రాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత బులగాలను ఏర్పాటుచేసిన పోలీసు ఉన్నతాధికారులు. ఉదయం వాతావరణం అనుకూలంగా ఉండడం 10 గంటల వరకు ఉష్ణోగ్రత లేకపోవడంతో ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొని 10 గుంటల లోపు అత్యధికంగా ఓటింగ్ శాతం నమోదు చేసుకున్నారు. వికలాంగులకు వృద్ధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వీల్ చైర్స్ అందుబాటులో ఉంచి పోలింగ్ కేంద్రాల్లోనికి తరలించారు. అదేవిధంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో మెడికల్ క్యాంప్ నిర్వహించి వృద్ధులకు వైద్య పరీక్షల్లో నిర్వహించిన స్థానిక ప్రభుత్వ వైద్య సిబ్బంది. మధ్యాహ్నం నుండి ఉష్ణోగ్రత నలభై డిగ్రీలు దాటడంతో ఓటింగ్ కాస్త మందకుండగా సాగింది.

## ప్రశాంతంగా ముగిసిన లోక్ సభ ఎన్నికలు



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ మేరకు సజావుగా సాగేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మొత్తం మండల వ్యాప్తంగా 15 బూతులలో సుమారు తొమ్మిది వందల రెండు మంది ఓటర్లు ఉండగా ఏడువందల ఏడు మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 77. 83 శాతం ఓటింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. నాలుగు గంటల తర్వాత వచ్చిన ఓటర్లు సమయం లేనందున వారి ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు. ఓటర్ల సౌకర్యార్థం టెంట్లు మంచినీటిని ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శకుంతల, ఎంపీడీవో రమాదేవి, ఎంపీ ఓ శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## పాల్వంచలో ప్రశాంతంగా పోలింగ్





పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లాలో ప్రముఖ పారిశ్రామిక పట్టణమైన పాల్వంచలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుండి ఓటర్లు ఎంతో చైతన్యవంతంగా పోలింగ్‌బూతుల ముందు చూపెట్టి ఓట్లు వేయటం మొదలుపెట్టారు. పట్టణంలోని పోలింగ్ బూతులు అన్నింటిలో కూడా పోలింగ్ సరళి బాగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంకల, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎన్నికల విధానాన్ని బూతులవద్దకు వచ్చి ప్రత్యేకంగా పరిశీలన చేశారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న పోలింగ్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అందరూ ఓటు హక్కు వినియోగించుకునే అంతవరకు సిబ్బంది తప్పనిసరిగా సహకరించాలని సూచించారు. పట్టణంలోని వెంగళరావు కాలనీ, అభ్యుదయ స్కూల్, బొల్లోరుగూడెం హైస్కూల్, కట్టయిగూడెం స్కూల్, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల, అటవీ శాఖ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం తదితర ప్రాంతాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుని విజయవంతం చేశారు. మొత్తం మీద ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.



## ఎన్నికల బూత్ లను సందర్శించిన ఎమ్మెల్యే పాయం



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) – మణుగూరు మండల పరిధిలో నిర్వహిస్తున్న మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సరళిని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సందర్శించారు. పలు పోలింగ్ బూత్ లోని ఎన్నికల ప్రక్రియ సరళిని సందర్శించిన అనంతరం ప్రజలతో ఆయన ముచ్చటించారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేయాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నియోజకవర్గ పరిధిలోని ఓటు హక్కు కలిగిన ప్రజలందరూ తమ ఓటు హక్కును సకాలంలో వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## హక్కు వినియోగించుకున్న తాజా ఎమ్మెల్యే పాయం, మాజీ ఎమ్మెల్యే రేగా.

మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)- మహబూబాద్ పార్లమెంటరీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ మణుగూరు సమితి సింగారంలో స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మాలోత్ కవిత విజయాన్ని కాంక్షిస్తూ కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.



# వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని సర్వం సిద్ధం

**- భారీగా తరలి రానున్న భక్తులు**

**- అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ కమిటీ నిర్వాహకులు**







చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామ శివారు పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీలో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ నల్లమోతు రవి తెలిపారు. ఈనెల 14వ తేదీ మంగళవారం రాత్రి 9:15 నిమిషాలకు స్వామి అమ్మవార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రవి మాట్లాడుతూ ఆలయంలో స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని పునస్కరించుకొని 14వ తేదీ మంగళవారం ఉదయం సుప్రభాత సేవ, ప్రత్యేక ఆరాధన, అర్చనలు నిర్వహించ బడుతుందని. అలాగే రాత్రి 9 గంటల 15 నిమిషాలకు స్వామి అమ్మవార్ల కళ్యాణం, అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు అలాగే కళ్యాణం అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు భారీ అన్న ప్రసాదం కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కళ్యాణాన్ని తిలకించడానికి చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి మండలాలతో పాటు వియ్యం బంజర్, సత్తుపల్లి, ఆంధ్రప్రదేశ్ లోని తిరువూరు, విస్సన్నపేట, కు చెందిన భక్తులు కూడా భారీ సంఖ్యలో పాల్గొంటారన్నారు. కావున భక్తులందరూ స్వామి వారి కళ్యాణంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని. అనంతరం స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

# అశ్వారావుపేటలో పోలింగ్ శాతం 80.36

**-విధుల్లో ఉన్న ఉద్యోగి గుండెపోటుతో మృతి**





అశ్వారావుపేట సూర్య, మేజరన్యూస్)-ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంకు సంబంధించి జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు సోమవారం అశ్వారావుపేటలో ప్రశాంత వాతావరణం మధ్య జరిగాయి. ఇదిలా ఉండగా నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం అన్నిసెక్టార్‌లను కలిపి దాదాపు 80.36 శాతం పోలింగ్ నమోదు కాబడినట్లు ఎన్నికల అధికారులు చెబుతున్నారు. మండలంలో ప్రారంభమైన ఎన్నికలు మొదటి రెండు గంటలు మందకొండిగా సాగా 10గంటల నుండి వేగం పుంజుకుంది. అనంతరం మద్యాహ్నం నెమ్మదించగా 2గంటల నుండి మరలా ఓటర్లు వేయడానికి రావడం జరిగింది. మొత్తం అన్ని పోలింగ్ బూత్‌ల వద్ద ఎన్నికల అధికారులు పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం అన్నిసెక్టార్‌లను కలిపి దాదాపు 80.36శాతం పోలింగ్ నమోదు కాబడినట్లు ఎన్నికల అధికారులు చెబుతున్నారు. వృద్ధులకు, వికలాంగులు వీలుగా బూత్‌ల స్వాగత ద్వారం వద్ద వీల్‌చైర్‌లను, వలెంటీర్‌లను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పలువురు వరుస క్రమంలో నించొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ సరళిని స్థానిక తహశీల్దార్ కృష్ణప్రసాద్‌లు పర్యవేక్షించారు. అశ్వారావుపేటతో పాటు మండలంలో కూడా పలు ప్రాంతాల్లో ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి.

**-విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి మృతి:**



అశ్వారావుపేటలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో అపశృతి నెలకొంది. అశ్వారావుపేటలోని నెహ్రూనగర్లోని 165వ పోలింగు కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న శ్రీకృష్ణ గుండెపోటుతో మరణించారు. ఈయనది స్వగ్రామం కొత్తగూడెం జిల్లాలోని చుంచుపల్లి కాగా ఆయన అక్కడ సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అదే విధంగా వేదాంతపురంలో ఒకరు ఓటు వేసేందుకు వెళ్తున్న క్రమంలో గుండెపోటుతో మరణించారు.

# అశ్వారావుపేటలో పోలింగ్ శాతం 80.36



**-విధుల్లో ఉన్న ఉద్యోగి గుండెపోటుతో మృతి**

అశ్వారావుపేట సూర్య, మేజరన్యూస్)-ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంకు సంబంధించి జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు సోమవారం అశ్వారావుపేటలో ప్రశాంత వాతావరణం మధ్య జరిగాయి. ఇదిలా ఉండగా నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం అన్నిసెక్టార్‌లను కలిపి దాదాపు 80.36 శాతం పోలింగ్ నమోదు కాబడినట్లు ఎన్నికల అధికారులు చెబుతున్నారు. మండలంలో ప్రారంభమైన ఎన్నికలు మొదటి రెండు గంటలు మందకొండిగా సాగా 10గంటల నుండి వేగం పుంజుకుంది. అనంతరం మద్యాహ్నం నెమ్మదించగా 2గంటల నుండి మరలా ఓటర్లు వేయడానికి రావడం జరిగింది. మొత్తం అన్ని పోలింగ్ బూత్‌ల వద్ద ఎన్నికల అధికారులు పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం అన్నిసెక్టార్‌లను కలిపి దాదాపు 80.36శాతం పోలింగ్ నమోదు కాబడినట్లు ఎన్నికల అధికారులు చెబుతున్నారు.





వృద్ధులకు, వికలాంగులు వీలుగా బూత్‌ల స్వాగత ద్వారం వద్ద వీల్‌చైర్‌లను, వలెంటీర్‌లను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పలువురు వరుస క్రమంలో నించొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ సరళిని స్థానిక తహశీల్దార్ కృష్ణప్రసాద్‌లు పర్యవేక్షించారు. అశ్వారావుపేటతో పాటు మండలంలో కూడా పలు ప్రాంతాల్లో ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి.

-విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి మృతి:

అశ్వారావుపేటలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో అపశృతి నెలకొంది. అశ్వారావుపేటలోని నెహ్రూనగర్లోని 165వ పోలింగు కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న శ్రీకృష్ణ గుండెపోటుతో మరణించారు. ఈయనది స్వగ్రామం కొత్తగూడెం జిల్లాలోని చుంచుపల్లి కాగా ఆయన అక్కడ సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అదే విధంగా వేదాంతపురంలో ఒకరు ఓటు వేసేందుకు వెళ్తున్న క్రమంలో గుండెపోటుతో మరణించారు.

# దమ్మపేట లో ప్రశాంతంగా ఎన్నికలు..

**82 శాతం పోలింగ్.. ఎండను సైతం లెక్కచేయని ఓటర్లు**



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) - మండలంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా నిర్వహించారు ఎటువంటి అవంతరాలు ఏర్పడకుండా మండల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు మండలంలో ఉన్న 52 పోలింగ్ బూతులలో ఉదయం 7 గంటల నుండి ఓటర్లు బారులు తీరారు మండల కేంద్రంలో, పెద్ద గొల్లగూడెం గ్రామంలో ఈవీయంలో మొరాయించినప్పటికీ ఓటర్లు ఓపికతో వారి ఓటు హక్కును వినియోగించుకొని ఇళ్లకు తరలారు ఎండన సైతం లెక్కచేయకుండా ఓటర్లు ఉత్సాహంగా ఓటును వినియోగించుకున్నారు మండలంలో 82 శాతం ఓటింగ్ జరిగింది. రావు, మాజీ జెడ్‌పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, కోనేరు సత్యనారాయణ (చిన్ని), కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న ఏరియా జిఎం ఎం.షాలేంరాజు

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేంరాజు సతీ సమేతంగా గవర్నమెంట్ హైస్కూల్ చుంచుపల్లి కొత్తగూడెం ఏరియా నందు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలని ఇచ్చిన సందేశాన్ని అందరూ పాటించాలని, జిఎం వారియొక్క ఓటు హక్కును వినియోగించుకుంటూనే ప్రతి ఒక్కరు వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అత్యవసర విధులకు హాజరవుతున్న ఉద్యోగులు ప్రీ షిఫ్ట్, మొదటి బదిలీ వారు డ్యూటీ అనంతరం అలాగే జనరల్ షిఫ్ట్, సెకండ్ షిఫ్ట్ వారు విధులకు హాజరు కాకముందే వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకొని డ్యూటీలకు హాజరు కావలసిందిగా సూచించారు.



## శేషగిరినగర్‌లో ప్రశాంతంగా పోలింగ్

**- ధన్యవాదాలు తెలిపిన సిపిఐ మహిళా సమాఖ్య**

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - సోమవారం జరిగిన పార్లమెంట్ ఎలక్షన్ ఓట్లు లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డ 121 బూత్‌లో వేయుట కొరకు శేషగిరినగర్ నుండి భారీగా ఓటర్లు తరలిరావడంతో 1036 ఓట్లకు 808 ఓట్లు పోల్ అవడం జరిగినది, ఈ అవకాశం వినియోగించుకున్న ప్రతి ఒక్క ఓటర్లకు కాంగ్రెస్ సిపిఐ నుండి కృతజ్ఞతలు తెలిపారు. జూన్ నెలలో వచ్చే ఫలితాల్లో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని భారీ మెజారిటీతో చూపించాలని కష్టపడ్డ భద్రాద్రి జిల్లా సిపిఐ జిల్లా నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## గెలుపు కాంగ్రెస్ దే



**- ఓటు హక్కు వినియోగించుకున్న నాగా దంపతులు**

సుజాతనగర్, సూర్య (మేజర్‌న్యూస్) - సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిక మెజార్టీతో గెలుపు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఓటుతోనే ప్రజాస్వామ్యానికి పరిరక్షణ



**- బీఎస్పీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి కామేష్**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - అగ్రవర్ణ ఆధిపత్యం పెట్టుబడిదారీ వ్యవస్థ మధ్య నలుగుతున్న ప్రజాస్వామ్యానికి ఓటు ద్వారానే పరిరక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని బీఎస్పీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి న్యాయవాది యెర్రా కామేష్ సూచన చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కొత్తగూడెం సింగరేణి స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులో సోమవారం ఆయన కుటుంబ సమేతంగా విచ్చేసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రజల కనీస సమస్యలు వాటి పరిష్కారం దిశగా తీసుకునే చర్యల గురించి ఏ ఒక్క రాజకీయ పార్టీ ప్రస్తావించకుండానే డబ్బు పంపకాలతో ఓటు రాజకీయాలు చేయాలనే చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు

## ఓటింగ్ సరళిని పరిశీలించిన కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి.

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలను ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామరెడ్డి పాతపాల్వంచ పోలింగ్ బూత్‌లో ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి బరపటి వాసుదేవరావు, మాజీ జెడ్‌పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, కోనేరు సత్యనారాయణ (చిన్ని), కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన మువ్వా ఎమ్మెల్యే జారే

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) -పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ను సరళిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాష్ట్ర విద్య మరియు సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ తో పరిశీలించారు. ముందుగా మద్దుకూరు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అనంతరం చంద్రుగొండ, రావికంపాడు, పోకలగూడెం, గానుగపాడు, తుంగారం, తిప్పనపల్లి, కేంద్రాలను పరిశీలించారు అనంతరం అక్కడే ఉన్న ఓటర్లతో మాట్లాడారు. అక్కడే ఉన్న కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బానోత్ పార్వతి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, ఉప్పతల ఏడుకొండలు, గుగులోత్ బాబు, కేశబోయిన నరసింహారావు, సంకా శంకర్, ఎస్కే ఇమ్రాన్, వసీం, నన్నక సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతం

గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) - గుండాల మండలంలో సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 15 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరిగింది. మొత్తం 13172 మందికి 10205 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 77.5 శాతం పోలింగ్ నమోదయింది. ఈ ఎన్నికల్లో సోమవారం ఎండ తీవ్రత ఎక్కువగా లేకపోవడంతో ఓటింగ్ వేగవంతంగా సాగింది. మధ్యాహ్నం సమయానికే సుమారు 60 శాతం పోలింగ్ జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రవీందర్, ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. తాసిల్దార్ ఇమ్మానుయేల్, ఎంపీడీవో సత్యనారాయణ పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు పరిశీలించారు.

## శ్రీరామచంద్ర హైస్కూల్‌లో ఓటు వేసిన ప్రముఖులు



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కొత్తగూడెం పట్టణంలో గల శ్రీ రామచంద్ర హైస్కూల్‌లో యునైటెడ్ మర్చంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పల్లపోతు సాయిబాబా, కుటుంబ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మేరకు పోలింగ్ కేంద్రం వద్ద కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, లగడపాటి రమేష్ చంద్, నయంఖురేషి పాల్గొన్నారు.

## బొడ్ల భూషన్ దంపతుల ఆధ్వర్యంలో పేదకు నిత్యవసరాల అందచేత

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - బొడ్ల భూషణ్ కృష్ణవేణి దంపతుల నిన్నటి రోజు జరిగిన 32వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆర్య వైశ్య మహాసభ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు దారా నగేష్, ప్రధాన కార్యదర్శి జూలూరు ఆనంద్ ఆధ్వర్యంలో సోమవారం పేద కుటుంబానికి ఒక నెల నిత్యావసర సరుకులు, బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పల్లపోతు సాయిబాబా, నరేంద్రుల రిషి కుమార్, డిఎస్ఎస్‌విఎంకె బాబు (దార శ్రీనివాస్), దార రమేష్, మేడా గణేష్, కొదుమూరి సురేష్, కొయ్యాడ నగేష్, బచ్చు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

